



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం | 4 మే 2025


# ప్రజల ఆనందమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు - ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత**

**'ప్రత్యేక గ్రీవెన్స్'లో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**

మర్రిపూడి, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. ప్రజల నుంచి వచ్చిన ప్రతి పిర్యాదును పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. ఇవాళ మొత్తం 250కి పైగా ప్రజల నుంచి వినతులు స్వీకరించాం. వాటిలో 100కి పైగా రెవిన్యూ సమస్యలే వీటిపై జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడడం జరిగింది, పరిష్కరిస్తామన్నారు. నేడు 25 రెవెన్యూ వినతులు






పరిష్కరించాం, మరో 70 వినతులు 15 రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ వంటి సమస్యలు కూడ త్వరలో పరిష్కరిస్తాం. భూ ఆక్రమణల ఫిర్యాదులపై విచారణ జరిపి నిజమని తేలితే భాద్యలపై కఠిన చర్యలు తీసుకుంటాం. సోమవారం నాడు పొన్నూరులో రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహిస్తున్నారు, ఐవీఆర్ఎస్ ద్వారా కాల్ చేసి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అమరావతి పున : ప్రారంభం సభకు వచ్చిన జన సందోహం చూసి వైసీపీ నేతలకు కళ్ళు బైర్లు కమ్మాయి. రూ.49 వేల కోట్ల పనులతో అమరావతికి పునరుజ్జీవం మొదలైంది. ప్రధాని మోదీ సహకారం సీఎం చంద్రబాబు విజన్ తో ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి రూపుదిద్దుకోవడం తథ్యం. అమరావతి, పోలవరం నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారనున్నాయని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.





# రైతులపై జగన్ మొసలి కన్నీరు

**ఐదేళ్ల పాలనలో రైతుల కన్నీళ్ళు తుడిచారా?**

**అన్నదాతలను ఆదుకునే ప్రభుత్వం మాది**

**రైతులకు పరికరాలు పంపిణీలో మంత్రి స్వామి**

మర్రిపూడి, మేజర్‌న్యూస్: రైతులపై వైసీపీ అధినేత జగన్ మొసలి కన్నీరు కార్చుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా మర్రిపూడిలో రైతులకు యంత్ర పరికరాలు, స్ప్రేయర్లు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులపై జగన్ మొసలి కన్నీరు కార్చుతున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు జగన్ ఏనాడైనా రైతుల గురించి పట్టించుకున్నారా...? వైసీపీ పాలనలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గత 5 ఏళ్ళు రైతుల్ని విత్తనం నుంచి విక్రయం వరకు దగా చేసింది మీరు కాదా...? ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్ట లేని వాళ్ళ కూడా వ్యవసాయం, రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం. మాది రైతు సంక్షేమ ప్రభుత్వం. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే మా ప్రభుత్వ ధ్యేయమని, అన్న దాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాల అండగా ఉన్నారని మంత్రి స్వామి తెలిపారు.

# పొగాకు కొనుగోలుకు కంట్రోల్ రూం ఏర్పాటు

**ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి**

**నలుగురు అధికారులతో కొనుగోలు తీరు అధికారుల పర్యవేక్షణ**

సూర్యప్రతినిధి, ఒంగోలు

బర్లీ పొగాకు రైతుల సమస్యలపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. పొగాకు కొనుగోలుపై కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ఆదేశాలు జారీ చేశారు. బర్లీ టొబాకో కొనుగోలుపై పర్యవేక్షణ విక్రయాల తీరు తెన్నులు ఈ కంట్రోల్ రూం పని చేయనుంది. బర్లీ పొగాకు రైతులు సమస్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ప్రభుత్వం గత నెల 29న ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు రైతులు, రైతు సంఘాలు, పొగాకు కంపెనీ ప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించింది. కొనుగోలుపై ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసింది. పొగాకు, వ్యవసాయ అనుబంధ విభాగాల అధికారులతో మోనిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. గుంటూరు అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రమేష్, అగ్రికల్చర్ మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి జ్యోతి, టొబాకో ఫీల్డ్ ఆఫీసర్ ఏ.వంశీకృష్ణ, ఇండియన్ టొబాకో అసోసియేషన్ మెంబర్ ఎన్ శ్రీనివాసరావులతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో పొగాకు రోజువారీ విక్రయాలను పర్యవేక్షించేందుకు గుంటూరులోని పొగాకు బోర్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బర్లీ-బ్లాక్ టొబాకో కొనుగోలు చేసిన వివిధ పొగాకు కంపెనీల నుండి అధికారుల కమిటీ ప్రతిరోజూ సమాచారాన్ని సేకరించి, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ప్రతి రోజు సాయంత్రం 06.00 గంటలకు నివేదికను అందజేయనున్నారు. రైతుబిడ్డగా రైతు సమస్యలు తెలిసిన అధికారిగా పొగాకు రైతుల సమస్యను పరిష్కరించేలా ఎమ్మెల్యే ఏలూరి చొరవ పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.







# నేడు నీట్ పరీక్షకు సర్వం సిద్ధం: కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు ఒంగోలులో జరిగే నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా శనివారం పరిశీలించారు. డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్, జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయం, డిఏఎస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి, పాలిటెక్నిక్ కాలేజీలను ఈ పరీక్షలకు సెంటర్లుగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు వీటిల్లో చేసిన ఏర్పాట్లను కలెక్టరు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అయిదు సెంటర్లలో 1473 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు చెప్పారు. ప్రతి సెంటరుకు రెవెన్యూ, పోలీసు శాఖల తరపున ప్రత్యేక నోడల్ అధికారులను నియమించామన్నారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టరు వెంట డిఆర్వో బి. చిన ఓబులేసు, పరీక్షల నిర్వహణ సిటి కో-ఆర్డినేటర్ మనీష్, ఇతర అధికారులు ఉన్నారు.

# డియస్సీ టెట్ ప్రత్యేకం సాంఘికశాస్త్రం




(గత సంచిక తరువాయి.....)

- మీరాబాయి భజన గీతాలు వ్యాప్తమయిన ప్రాంతాలు - రాజస్తాన్, గుజరాత్
- కబీరు యొక్క కుటుంబం - ముస్లీం నేత కుటుంబం
- కబీరు సాఖీలు, పదాలు వీటి ద్వారా అందుబాటులో ఉన్నవి - గురుగ్రంధ సాహిబ్, పంచవాణి, బీజక్
- గురునానక్ జన్మస్థలం- తల్వాండి (పాకిస్తాన్‌లోని నాన్‌కఫా సాహిబ్)
- గురునానక్ స్థాపించిన కేంద్రం - కర్తార్‌పూర్ (రావినది ఒడ్డున)
- స్త్రీ,పురుషులు కలసి ఒకే వంటశాలలో భోజనం చేసే విధానం - ధర్మశాల
- గురునానక్ బోధనలు - 1. నామ్ (సరైన ఆరాధన) 2. దాన్ (ఇతరుల సంక్షేమం), 3. ఇస్నాక్ (మంచి నడవడిక)
- గురునానక్ బోధనలను ఇలా గుర్తుంచుకుంటారు - 1. నామ్-జప్నా, 2. కీర్త్-కర్నా, 3. వంద్-భక్నా

**జానపదులు-మతం**

- తెలంగాణ అత్యంత ప్రసిద్ధి గాంచిన గ్రామ దేవత - పోచమ్మ
- పశుసంపదను కాపాడే దేవత - మైసమ్మ
- పశువుల పాకలో గూడుకు సున్నం, కుంకుమతో అలంకరిస్తే - మైసమ్మ గూడు
- చెరువు కట్టమీద బండరాయి రూపంలో కొలిస్తే - కట్ట మైసమ్మ
- మత్స్య కారులందరిని పేదలను, అనాథలను కాపాడే దేవత - గంగమ్మ
- గ్రామ పొలిమేరలో ఉండి అంటురోగాల నుండి దుష్టశక్తుల నుండి కలరా వ్యాధుల నుండి కాపాడే దేవత - పోలేరమ్మ, ఎల్లమ్మ, మరిడమ్మ, రేణుక, మహంకాళి, జాగమ్మ, సోమలమ్మ
- పంటలను తెగుళ్ళ నుండి, దొంగల నుండి జంతువుల నుండి కాపాడే దైవం - పోతురాజు
- పోతురాజు సోదరీమణులు - పెద్దమ్మ వంటి దేవతలు.
- పశువులను, గొర్రెలను కాపాడేవారు - బీరప్ప, కాటమరాజు
- సమ్మక్క జాతర జరిగే గ్రామం - ములుగు జిల్లా, తాడ్వాయి మండలం, మేడారం గ్రామం.
- మేడారం జాతరలో పాల్గొనే ప్రజలు ఇక్కడ నుండి వస్తారు - తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్
- జగిత్యాల కేంద్రంగా గల పొలవాస రాజు - మేడరాజు
- మేడరాజు కుమార్తె - సమ్మక్క
- సమ్మక్క భర్త - మేడారం సామంత పాలకుడు పగిడిద్దరాజు
- సమ్మక్క, పగిడిద్దరాజుల సంతానం - సారాలమ్మ, నాగులమ్మ, జంపన్న
- కాకతీయ సైన్యాలను సెంపెంగ వాగు దాటకుండా నిరోధించి వీరమరణం పొందినది - జంపన్న (కాబట్టి సంపెంగ వాగును జంపన్న వాగు అంటారు)
- మేడారం జాతర జరిగే రోజులు - 3 రోజులు, 2 సం.కొకసారి జరుగును.
- ఈ జాతరలో బంగారం గా భావిస్తూ దేవతలకు సమర్పించేది - బెల్లం.
- ఎవరి జ్ఞాపకార్థం ముస్లీంలు మొహర్రం జరుపుకుంటారు - మహ్మద్ ప్రవక్త మనుమని మరణం
- మహ్మద్ ప్రవక్త మనుమని మరణం సంభవించినది - కర్బలా యుద్ధంలో
- ఉర్సు ఉత్సవం అనగా - వలీల సమాధులున్న చోటు వారి వర్ధంతులు
- జహంగీర్ పీర్ దర్గా ఎచట గలదు - రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం
- జహంగీర్ పీర్ దర్గాలో నివసించిన సూఫీలు - సయ్యద్ గౌసుద్దీన్, సయ్యద్ బురానొద్దీన్
- జహంగీర్ పీర్‌దర్గాను పర్యాటక దర్శినిగా తీర్చిదిద్దినది - ఇబ్రహీం అలీ పండితుడు
- ఇబ్రహీం అలీని ఖాజీగా నియమించినది - చక్రవర్తి ఔరంగజేబు
- జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు - ప్రతి ఏటా సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే మొదటి గురువారం. మూడు రోజుల పాటు.
- మూడురోజుల కార్యక్రమాలు - మొదటి రోజు - గంధపు పూజ, రెండవరోజు-దీపారాధన, మూడవరోజు-ఖవ్వాలి
- జహంగీర్ పీర్‌దర్గాను సందర్శించే రోజులు - గురు, ఆదివారాలు
- బోనాల పండుగలో ఘటం అనగా - అందంగా పువ్వులతో అలంకరించిన కుండలు.
- శ్రీనాథుడు రచించిన పల్నాటి వీరచరిత్ర ఎవరి పూజ గురించి తెలుపును - పోతురాజు
- వరంగల్ మైలారు దేవత, ఇతర మాతృదేవతల ఆరాధనలను వర్ణించినది - క్రీడాభిరామం.





దుర్శెట్టి రాజశేఖర్, MA BEd
Sr. ఫాకల్టీ
కొమురం భీమ్ స్టడీ సర్కిల్,
ఆసిఫాబాద్.

## ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




దర్శి, మేజర్‌న్యూస్: అఖిల భారత యువజన సమాఖ్య 66వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను స్థానిక సిపిఐ కార్యాలయం గుజ్జుల సరలా దేవి భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి హాజరై జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్.కరుణానిధి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 12 సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నారన్నారు. దొనకొండలో పారిశ్రామిక కారిడార్ గా అభివృద్ధి చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఊసే మరిచారని ఆయన విమర్శించారు. నిరుద్యోగులకు యువతకు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు యువత సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజి యాదవ్, ఏఐవైఎఫ్ నాయకులు జి.శేఖర్, యశ్వంత్, ప్రభుదేవా, రాజేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడాస్ఫూర్తితో తీసుకోవాలని వెరియంట్ రియల్ట్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆడుసుమల్లి కిషోర్ కోరారు. ముండ్లమూరు లో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శనివారం కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కల్గిన క్రీడాకారులు ఉన్నారని ఈ పోటీల ద్వారా వారిలో దాగిఉన్న ప్రతిభ వెలికితీయుటకు దోహద పడతా యని అన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంత రం క్రీడాకారులతో కలసి కిషోర్ క్రికెట్ ఆడారు. ప్రస్తుతానికి 49 జట్లు రిజిస్టర్ చేసుకున్నాయని తెలిపారు. ఇతర వివరాలకు 8919875045 నెంబర్ సంప్రదించాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జనగణనలో కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణ యాన్ని స్వాగతిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి జాతీయ బిసి సంక్షేమ సం ఘం తరుపున ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసింహారావు ఒక ప్రకటన తెలిపారు. ఢిల్లీలో కులగణన చేయా లని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉద్యమాలు, ధర్నాలు చేయడం జరిగిందన్నారు. మద్దతు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. కులగణన ద్వారా వెనకబ డిన వర్గాల సాధికారత, అన్ని రంగా ల్లో ఆర్థిక కేటాయింపులకు దోహదప డుతుందని రాష్ట్ర కన్వీనర్ తెలిపారు.



**SRI VENKATESWARA COLLEGE OF PHYSIOTHERAPY**
ONGOLE - 523001, PRAKASAM (DT) AP.
Cell: 9396315999, 9849307024
Recognised by Govt. of AP, APSAHPC & Affiliated to DR NTR UHS
MPT COURSE ADMISSION NOTIFICATION -2024 - 25
MPT COURSE UNDER UNFILLED / VACANT CONVENER QUOTA & MANAGEMENT QUOTA SEATS AVAILABLE.
ELIGIBILITY : BPT DEGREE - OC/BC - 55% Marks, SC/St - 50% Marks (Excluding ENGLISH)
Degree of Dr. NTR UHS (or) EQUIVALANT DEGREE
AGE : Below 45 Years - OC/BC & Below - 48 Years - SC/ST
The followig Specilities Seats Available:
1) MPT - CARDIO PULMONARY 2) MPT - NEUROLOGY
3) MPT - ORTHOPAEDICS 4) MPT - SPORTS MEDICINE
Note : As per Dr. NTR UHS Norms/ Guidelines Follow.
Any other information Contact in College Office
Sd/- PRINCIPAL

**RPR COLLEGE OF PHYSIOTHERAPY**
Recognised by Govt. of AP, APSAHPC & Affiliated to DR NTR UHS
ONGOLE - 523001, PRAKASAM (DT) AP.
Cell: 9182007257, 9963900028
MPT COURSE ADMISSION NOTIFICATION -2024 - 25
MPT COURSE UNDER UNFILLED / VACANT CONVENER QUOTA & MANAGEMENT QUOTA SEATS AVAILABLE.
ELIGIBILITY : BPT DEGREE - OC/BC - 55% Marks, SC/St - 50% Marks (Excluding ENGLISH)
Degree of Dr. NTR UHS (or) EQUIVALANT DEGREE
AGE : Below 45 Years - OC/BC & Below - 48 Years - SC/ST
The followig Specilities Seats Available:
1) MPT - CARDIO PULMONARY 2) MPT - NEUROLOGY
3) MPT - ORTHOPAEDICS 4) MPT - SPORTS MEDICINE
Note : As per Dr. NTR UHS Norms/ Guidelines Follow.
Any other information Contact in College Office
Sd/- PRINCIPAL

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# నియోజకవర్గానికి నాబార్డు నిధులు మంజూరు

## శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో పలు గ్రామాలకు మధ్య ఉన్న ప్రధాన రహదారులు గత ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోకుండా తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ రహదారులపై రాళ్లు బయట పడిపోయిన పరిస్థితులు నెలకొనడంతో వాహనదారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల మధ్య రవాణా నిలిచిపోవడం, వానాకాలంలో రాళ్లు తేలిన మార్గాలు ప్రయాణానికి అసాధ్యంగా మారడం లాంటి సమస్యలపై ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పరిష్కారం కలగలేదు. ఈ నేపథ్యంలో, గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ప్రజల కష్టాలను స్వయంగా పరిశీలించి తక్షణమే స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి నాబార్డ నిధుల ద్వారా మొత్తం రూ. 7 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో మూడు ముఖ్య రహదారుల అభివృద్ధికి మంజూరులు లభించాయి. నాగులవరం గ్రామం నుండి వెలగలపాయ గ్రామం వరకు, అర్ధవీడు మండలం రహదారి పొడవు 3.50 కిమీ, మంజూరైన నిధి: రూ. 1.50 కోట్లు, ఎర్రబాలెం గ్రామం నుండి మోహిద్దీన్పురం వరకు, కంభం – అర్ధవీడు మండలాలు, రహదారి పొడవు 4.10 కిమీ మంజూరైన నిధి రూ. 1.50 కోట్లు సీతారామాపురం నుంచి కొనపల్లె వరకు (జాతీయ రహదారి చేరిక), బెస్తవారిపేట మండలం రహదారి పొడవు 19.11 కిమీ మంజూరైన నిధి: రూ. 4.00 కోట్లు, ప్రజల అవసరాలే తన తొలి ప్రాధాన్యత అని, ప్రజల దైనందిన సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నదే తన ప్రధాన లక్ష్యమని ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధుల మంజూరు వల్ల ప్రజలకు నిజమైన ఉపశమనం లభిస్తుందని, ఇకపై కూడా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయనీ, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.



## సింగరకొండ క్షేత్రం అభివృద్ధికి భారీ విరాళాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ క్షేత్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు దాతలు భారీ విరాళాలు అందిస్తున్నారు. ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతి ముఖమండపం నిర్మాణానికి, మారుతి భవన్ గదులకు నూతన పరికరాలను దాతలు అందిస్తున్నారు. అద్దంకి పట్టణానికి చెందిన దామా హనుమంతరావు,జయలక్ష్మి దంపతులు రూ.1.25 లక్షల విలువైన పరికరాలను, పట్టణానికి చెందిన నుసుం పెద్దిరెడ్డి విజయలక్ష్మి దంపతులు మారుతీభవన్ గదులకు అవసరమైన రూ.1.25 లక్షల విలువైన సామాగ్రిని విరాళంగాఅందించారు. అలాగే ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం శంకరాపురం గ్రామానికి చెందిన కూరపాటి ఏడుకొండలు రూ. 1,01,116, శింగరకొండపాలెంకు చెందిన చిరంజీవి అభిమాన సంఘం నేత సురభి జక్రయ్య రూ. 10,116లు విరాళాలను అందించారు. దాతలకు సహాయ కమిషనర్ఎం. తిమ్మానాయుడు తగు రశీదులు అందించారు.

## ఘనంగా షిరిడి సాయిబాబా 29 వార్షికోత్సవం



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: స్థానిక వీర రాఘవపేటలో గల శ్రీ శిరిడి సాయి బాబా 29వ వార్షికోత్సవం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈనెల 1వ తేదీ నుండి సాయిబాబా వార్షికోత్సవాన్ని మొదలుపెట్టి మూడో తేదీ తో ముగించారు. ప్రతిరోజు పలు పౌరాణిక నాటకాలతో భక్తులను అలరించారు. ఆఖరి రోజు ఆలయ ప్రధాన అర్చకులు మల్లెల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బాబా వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం మూడువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి ఆంజనేయులు, కార్యదర్శి దివి రాంబాబు, పోలిరెడ్డి, మల్లికార్జునరావు, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణంలో ఎస్‌టిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అవులవారిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు చిన్న నరసారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణ దశరథ, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, పగడాల శ్రీనివాసరెడ్డి, పగడాల విజయభాస్కర్ రెడ్డి, కుందురు నారాయణరెడ్డి, రాయ వెంకటేశ్వర రెడ్డి, దోసపాటి వెంకట నరసయ్య, ఆవుల బాలకాశిరెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలు అందుకున్న అద్దంకి వాసులు






అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రుల గుండె చప్పుడు అన్న ఎన్టీఆర్ అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. విజయవాడ హోటల్ ఐలాపురం వద్ద ఫిలాం ట్రోఫిక్ సొసైటీ సౌజన్యంలో రాజమహేంద్రవరంకు చెందిన పాన్ని ఇండియా నిర్వహణలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాలు శనివారం జరిగాయి. అద్దంకి రాజా నేతృత్వం వహించగా, కత్తిమండ ప్రతాప్ అధ్యక్షత వహించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ, సాహితీ, సాంస్కృతిక సేవాసంఘాలకు చెందిన 26 మందిని ఎంపిక చేశారు. వీరిలో కళారంగం తరపున అద్దంకి నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, రాజకీయ రంగం తరపున ఏఎంసీ మాజీ చైర్మన్ నాగినేని రామకృష్ణ, సేవారంగం నుంచి బధిరులు పాఠశాల ప్రిన్సిపాల్ పెద్దినేని సురేంద్రబాబు లకు ఈ అవార్డుల ను మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం అనగానే గుర్తుకు వచ్చేది మొదటగా అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. పేదలకు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అనేవి మేనిఫెస్టోలో పొందుపరిచి అమలుపరిచారన్నారు. కార్యక్రమంలో దూండీ రాకేష్, చప్పిడి రాజశేఖర్, నర్సిపల్లి హారిక, కొల్లి రమాదేవి, ప్రసాద్,అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌పై దుష్ప్రచారం సరికాదు




మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముస్లిం సమాజాన్ని ఉగ్రవాదులు అన్నారని వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని జనసేన ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాదిక్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సమాజాన్ని పవన్ కళ్యాణ్ ఉగ్రవాదులుగా అన్నారనే దుష్ప్రచారాన్ని వైసిపి కోవర్ట్ నాయకులు పనిగట్టుకొని మరి ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మానికి కట్టుబడిన వ్యక్తి అయినప్పటికీ పరమతాలను ఎప్పుడూ కూడా అఘోరవ పరచే ప్రవర్తనలేదని తెలిపారు. అమాయకమైన ముస్లిం ప్రజలపై వైసిపి నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తే సహించేది లేదని అన్నారు. ముస్లిం వ్యక్తిగా గత 17 ఏళ్ల నుండి పవన్ కళ్యాణ్ దగ్గర రాజకీయ ఓనమాలను నేర్చుకున్నానని, ఆయన ఒక మతానికే కట్టుబడే వ్యక్తి అయితే నా రాజకీయ జీవితం 17 ఏళ్ల క్రితమే అంతరించిపోయేదని తెలిపారు. పవన్ కళ్యాణ్ అన్ని మతాలను సమానంగా చూస్తారని తెలియజేశారు. తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో సోను, రమేష్, పాప య్య, చందు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణంలో దేవి రెడ్డి రాజారామిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల పంచాయతీలో గల నందిరెడ్డిపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూనిట్ ఇంచార్జ్ దేవి రెడ్డి రాజారాం రెడ్డి, పారిశ్రామికవేత్త సానికొమ్ము రాజారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలుపాల్గొన్నారు.

## పాత్రికేయులకు గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు

దర్శి, మేజర్‌న్యూస్: నిజాన్ని నిర్భయంగా, నిస్వార్థంగా తమ గళంతో, కలం తోను తెలియచేస్తూ ప్రజలును చైతన్య పరుస్తున్న పాత్రికేయులకు ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం శుభాకాంక్షలును దర్శి నియోజ కవర్గం టిడిపి ఇంచార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన పత్రికా వ్యవస్థపై ఆరోగ్యకరమైన, ప్రభావవం తమైన ప్రజాస్వామ్యం వృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. మీడియాకు అధికారం ఇవ్వడం, స్వేచ్ఛను కాపాడుకోవడం, మన సమిష్టి కర్తవ్యం అని అన్నారు.



## సీతారాముల నూతన విగ్రహ ప్రతిష్టలో దామచర్ల సత్య

కొండపి, మేజర్‌న్యూస్: పొన్నలూరు మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామం నందు సీతా సమేత రామచంద్ర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో రాష్ట్ర



మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయ కమిటీ దామచర్ల సత్యకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కిశోర బాలికలకు18 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయరాదని కొల్లూరు ఎంపీటీసీ సభ్యురాలు మురాల నాగలక్ష్మి అన్నారు. శనివారం కొల్లూరు గౌడుపాలెం అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కిశోర వికాస కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం కిశోర బాలికలకు వేసవి కాలంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేసిందని ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ సదస్సులో కౌమార బాల బాలికల సమస్యలను పోషణ అవసరాలు ఆరోగ్య అవసరమైన పిల్లల సంరక్షణ మానవ అక్రమరవాణా చట్టం,బాల్య వివాహాల నిర్మూలన, బాలికల ఆత్మ రక్షణ, ఫోక్సో చట్టం, బేటి బచావో బేటి పడావో తదితర అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు మోసాలపై 100,112 నెంబర్లకు ,చైల్డ్ లైన్ 1098 ,సైబర్ ట్రోల్ ఫ్రీ 1930 నెంబర్లను సంప్రదించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్త భాగ్యలక్ష్మి, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో మంచి ఉద్యోగ అవకాశాలు

## 'ల్యాబ్ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా






ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత విద్యార్థుల కొరకు మేకర్ 'ల్యాబ్ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ల్యాబ్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన శిక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగ శ్రీను, ఐటీఐ ఒంగోలు ప్రిన్సిపాల్లు, ఏపీఎస్‌ఎస్‌డీసీ ఎడీఎస్‌డీఈ ఎం. శ్రీను, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్‌కె ఈష్ బాషా, ఏపీఎస్‌ఎస్‌డీసీ, ఈ. శ్రీనివాస చారి, హెచ్‌ఆర్, ఎంఐఎస్, ఏపి ఎస్ ఎస్‌డిసి సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# టిడిపి తూర్పుకోడిగుడ్లపాడు అధ్యక్షుడిగా దారపనేని మాధవరావు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దారపనేని మాధవ రావు ఎన్నికయ్యారు. వరుసగా రెండు సార్లు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు పంచాయతీ ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నాంది పలకడంతో మరో మారు మూడోసారి దారపన్లేని మాధవరావు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో గ్రామ సర్పంచ్ దారపనేని కొండబాబు సహకారంతో పార్టీని బలోపేతం చేసి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయడం జరుగుతుందని దారపనేని మాధవరావు తెలిపారు.

# దశాబ్దాల బీసీల పోరాటానికి ప్రధాని ముగింపు చెప్పారు: వీరభద్రాచారి



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత దేశానికి దశాబ్దాలుగా సవాళ్ళుగా మారిన అనేక జటిలమైన సమస్యలు పరిష్కారంలో ప్రధాని నరేంద్రమోడీ విజయవంతంగా తన పాలన సాగిస్తున్నారని ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకులు జి.వీరభద్రాచారి కొని యాడారు. శనివారం సంఘం కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ రానున్న జనగణనలో కులగణన కూడా చేయాలన్న నిర్ణయం తీసుకున్న మోడీ ప్రభుత్వం అభినందనీయమన్నారు. దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా బీసీలు సంఘటితమై ఉద్యమిస్తున్న అంశానికి నేడు ముగింపు చెప్పిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. దేశంలో త్రిపుల్ తలాక్ ఆర్టికల్ 369, రామ జన్మభూమి, వక్ఫ్ సవరణ బిల్లు, నేడు బీసీ కులగణన లాంటి సమస్యలు పరిష్కారం ఆయన సంక్షేమ సమర్ధ పాలనకు అద్దం పడుతుందన్నారు. ప్రధాని మోడీపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని, వెనక్కు తీసుకోవాలన్నారు. బీసీ ప్రధానిగా బీసీల పురోగతి మోడీతోనే సాధ్యమని వీరభద్రాచారి విశ్వాసం వ్యక్తం చేశారు.

# స్టడీ అవర్స్‌కు రాని పదోతరగతి ఫలితాల్లో తప్పిన విద్యార్థులు

- అయోమయంలో ఉపాధ్యాయులు
- అసహనం వ్యక్తం చేసిన డిఈవో కిరణ్‌కుమార్




కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో తప్పిన వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ కేటాయించి తిరిగి ఈనెల 19 నుంచి జరిగే పరీక్షల్లో హాజరై ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటుంటే విద్యార్థులు తల్లిదండ్రులు ఆ అవకాశాన్ని వినియోగించు కోలేకపోతున్నారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఇంటింటికి వెళ్లి స్టడీ అవర్స్‌కు రావాలని పోయిన సబ్జెక్టులు పూర్తి చేసుకుంటే మీ భవిష్యత్తు బాగుంటుందని చెప్పినప్పటికీ తల్లిదండ్రులలో ఎలాంటి ఆసక్తి కనిపించకపోవడం గమనార్హం. విద్యాశాఖ కమిషనర్ ఇటీవల ఇచ్చిన టైం టేబుల్ ప్రకారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు తప్పనిసరిగా బడికి హాజరుకావాలని, విద్యార్థులకు క్లాసులు తీసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం కూడా అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆచరణలో క్షేత్రస్థాయిలో జరగడం లేదు. దీనికి కారణం కేవలం తల్లిదండ్రులలో మార్పు కనిపించక పోవడమే అని అర్థమవుతుంది. ఉపాధ్యాయులు దిక్కుతోచనీ స్థితిలో ఉన్నారు. ఇటువైపు విద్యార్థులు రాకపోవడం ఫోన్లో స్పందించకపోవడం ఇంటికి వెళ్లినప్పటికీ ఫలితం కనిపించకపో వడంతో మరోవైపు జిల్లా అధికారులు పాఠశాల తనిఖీ చేయడం విద్యార్థులు రాకపోతే మీపై చర్య తీసు కుంటామని హెచ్చరించడంతో ఉపాధ్యాయులు పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి లాగా కనిపిస్తుంది. కనీసం పరీక్ష ఫీజు చెల్లించడానికి కూడా విద్యార్థులు తల్లిదండ్రులు సుముఖత చూపక పోవడం విశేషం. పాఠశాల యాజమాన్య కమిటీ అన్ని పాఠశాలలో ఉన్నప్పటికీ వారిని కూడా ఉపాధ్యాయులతో కలిసి వెళ్లే విధంగా అధికారులు ప్రణాళిక చేస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ శనివారం పాఠశాల సందర్శించినప్పుడు విద్యార్థులు కనిపించక పోవడంతో అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# కార్మికులందరూ ఐక్యతతో మెలగాలి





చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా చీరాల డిఎస్ఆర్ హ్యాండ్ లూమ్స్ ఆవరణములో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధా హాజరై పలు అంశాలపై మాట్లాడారు. కార్మికులందరూ ఐక్యతతో ముందుకు నడిచి తమ తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. పనిచేసే ప్రదేశంలో ప్రతి కార్మికులకు అన్ని సదుపాయాలను ఆయా యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రతి కార్మికుడు ఉచిత న్యాయం పొందవచ్చునని జడ్జి సూచించారు. కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రమేష్, మహిళా ప్రతినిధి స్నేహ, సీనియర్ న్యాయవాది రామకృష్ణ, డిఎస్ఆర్ సంస్థ అధినేత శివయ్య, పిఎల్‌వి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# శుభాకార్యాల్లో గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ముండ్లమూరు మండలంలోని పోలవరం గ్రామంలో పరుచూరి క్రిష్ణా, సౌజన్య కుమార్తె ఓణీల బహుకరణ వేడుకకు హాజరై చిన్నారి స్నేహితని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆశీర్వదించారు. అదేవిధంగా చీమకుర్తిలో సింగన్న శివ కుమారి కుమారుడు వివాహ వేడుకకు హాజరై పవన్ కళ్యాణ్, రమ్య శృతిలను గొట్టిపాటి లక్ష్మి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆమె వెంట మున్సిపల్‌చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠినచర్యలు : ఎస్ఐ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రతి పౌరుడు వాహనాలపై రాకపోకలు సాగించేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి వాహనాలు నడిపే వ్యక్తి ప్రాణాలతో పాటు కుటుంబాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడపాలని త్రిపురాంతకం ఎస్సై శివ బసవరాజ్ అన్నారు. మండలంలోని ప్రధాన రహదారులలో ద్విచక్ర, కార్లు, జీపులు ట్రాక్టర్లు ఇతర వాహనాలు నడిపేవారు మద్యం సేవించి వాహనాలు నడప రాదని ఆటోలు ఫోర్ వీల్ ఆటోలు మిరపకాయ కూలీలను తీసుకువచ్చే ఆటో వారిని కూడా శనివారం ఎస్సై శివరాజ్ తనిఖీ నిర్వహించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కేసు నమోదు చేశారు. కాగా వాహన చోదకులకు పలు సూచనలు ఇస్తూ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించిన నేరం అవుతుందని ప్రమాదవశాత్తు ఊహించకుండా ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొన్న సందర్భంలో తన ప్రాణంతో పాటు ఎదుటివారి ప్రాణం కూడా గాలిలో పోతుందని ఈ విషయంలో ముందు జాగ్రత్తగా ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపకపోతే ప్రాణహాని ఉంటుందని ఈ విషయంలో ట్రాఫిక్ రూల్స్ వ్యతిరేకిస్తే కఠినంగా చర్యలు తీసుకుని కేసు నమోదు చేస్తామని వాహన చోదకులను హెచ్చరించారు.

# రాజధాని పున:ప్రారంభోత్సవ సభతో రాష్ట్రానికి వరిగిందేమి

## కాంగ్రెస్ ఒంగోలు అసెంబ్లీ ఇన్‌చార్జ్ బి.ఆర్.గౌస్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన పేరుతో ప్రధానమంత్రి సెక్యూరిటీ, శంకుస్థాపన సభ తదితర ఏర్పాట్ల పేరుతో దాదాపు రూ 700 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసి రాష్ట్ర ప్రభుత్వం ఏం సాధించిందని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ ప్రశ్నించారు. ఒక రాజధానిని ఒకసారి శంకుస్థాపన చేస్తారని, అదే రాజధానిని రెండోసారి శంకుస్థాపన చేయడమే హాస్యాస్పదమైతే, ఆ శంకుస్థాపనకు వచ్చిన ప్రధానమంత్రి మొదటిసారి వచ్చినప్పుడు నీరు, మట్టి తెచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో మట్టి కొట్టారని, అదే ప్రధానమంత్రి రెండోసారి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రికి చాక్లెట్లు పంచి ప్రజల చేతిలో బిస్కెట్ పెట్టారని గౌస్ ఎద్దేవా చేశారు. సభకు ఖర్చుపెట్టిన డబ్బులతో రాష్ట్రంలోని ఏదో ఒక నగరానికో, పట్టణానికో, జిల్లాకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పడేవని, కనీసం రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులకు వినియోగించుకోవచ్చని అన్నారు. ఇకనైనా వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం కాక రాష్ట్ర ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## డిజైన్ స్లేట్ కార్మికుల కూలీరేట్లను పెంచాలి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: డిజైన్ స్లేట్ అండ్ ముజాయిక్ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పారిశ్రామిక వాడ ఎస్టేట్ నందు జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమా వేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, సిఐటియు టౌన్ కార్యదర్శి పి రూబెన్ పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కార్మికులతో జరిగిన కూలీరెట్ల అగ్రిమెంటు కాల పరిమితి ముగిసిందని నూతన ఒప్పందాన్ని చేసుకొని కూలి రేట్లు వెంటనే పెంచాలని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ప్రస్తుతం చెల్లిస్తున్న కూలీలు ఏమాత్రం సరిపోవటం లేదని ఆపరే టర్‌కు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.297లు నుండి రూ.371లు పెంచాలని, హెల్పర్‌కు రూ.294లు నుండి రూ.367లు పెంచాలని స్ప్లిట్టర్‌కు రూ.320 లు నుండి రూ.400లకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. క్యాలిబ్రేషన్ కార్మికులకు రూ.150లు నుండి రూ.187లు పెంచాలని, ముజాయిక్ కార్మి కులకు ప్రస్తుతం ఇస్తున్న కూలీలకు అదనంగా 25 శాతం పెంచాలని అన్నారు. 14 రోజుల్లో లోపల కూలీలు పెంచకపో యినచో కార్మికులు ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని ఓనర్ అసోసియేషన్ వారికి నోటీస్ ద్వారా తెలియజే యడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బాల శేషయ్య, టి.రాములు వెంకటేశ్వర రెడ్డి, మాబు, యాకోబు, బాబు, స్వామి రమేష్ లక్ష్మయ్య, మల్లమ్మ నాగులు, అంజి, బ్రహ్మయ్య, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం సిపిఐ కార్యాలయంలో జెం డా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల ప్రభాకర్ మాట్లాడుతూ 1959 మే 3న ఢిల్లీ కాన్పూర్‌లో భగత్ సింగ్, చేగువేరా ఆశయం కోసం ఏర్పడిన యువజన సంఘం అన్నా రు. హక్కుల సాధనకై ఆవిర్భవించి నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటా లు చేసి హక్కులను సాధించడం జరిగిందన్నారు. పామూరు మండలంలోని దూబగుంట వద్ద ట్రిబుల్ ఐటీ నెలకొల్పేందుకు భూమి పూజ చేసి సంవ త్సరాలు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పాలపర్తి మస్తాన్‌రావు, మండల అధ్యక్షు డు యిర్రి వెంకటరెడ్డి, మహేష్, ఖాజావలి, మల్లికార్జున పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సు

### ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 1వ తేది నుండి 7వ తేది వరకు ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు జరుగుచున్న వారోత్సవాలలో భాగంగా గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం గిద్దలూరు నగర పంచాయతీ వారి ఆఫీస్ నందు అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు ఏర్పరుచు కోవాలని, చెడు అలవాట్లను విడనాడాలని, ప్రభుత్వం వారు అందిస్తున్న పథ కాల ఫలాలను ప్రతి ఒక్కరు అందుకోవ్వాన్నారు. ఏవైనా క్రిమినల్ కేసులలో అరెస్ట్ అయిన వారిని పోలీసులు 24 గంటలలో న్యాయమూర్తి ముందు ప్రవే శపెట్టా లని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు గిద్దలూరు నగర పంచా యతీ కమిషనర్ ఐ.శ్రీనివాసులు, మేనేజర్ బి.వి.రంగారావు, అసిస్టెం ట్ ఇంజ నీర్ కె.పోర్షియా, ప్యానల్ లాయర్ ఎం.పిచ్చయ్య, న్యాయవాది వి.బాలకృష్ణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. చెన్నకేశవులు పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు.

# ఉత్తమ పౌరులుగా ఎదగాలి: ఎంపిపి అమూల్య



కొమరోలు, మేజర్‌న్యూస్: విద్యా ర్థులు పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధి ంచి ఉత్తమ ప్రతిభను కనపరచడమే కాకుండా ఉత్తమ పౌరులుగా ఎదిగి తీర్చిదిద్దబడాలని శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉత్తమ విద్యార్థుల సత్కార సభలో ఎంపీపీ అమూల్య తెలి యజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. అనంతరం ముఖ్య అతి థులుగా పాల్గొన్న ఎంపీపీ అమూల్య, స్థానిక ఎస్సై జె.నాగరాజులు మాట్లా డుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించి మెరుగైన ఫలితాలను సాధి ంచే విధంగా కృషి చేస్తున్నారని అలాగే హై స్కూల్ స్థాయి నుండి విద్యార్థులకు నైతిక విలువలు క్రమశిక్షణ దేశభక్తి పెద్దలను గౌరవిం చడం ఇలా ఉత్తమ విద్యతోపాటు ఉత్తమ విలువలు కలిగిన పౌరులుగా తీర్చ దిద్దబడినప్పుడే ఉత్తమ సమా జాన్ని నెలకొల్పే దానికి సమిధలుగా విద్యార్థులు నిలబడిపోతారని తెలియ జేశారు. అనంతరం మండలంలో ప్రభుత్వ, ఎస్పిఎన్ఆర్ఎమ్, నరేష్ రెడ్డి, సర్వైట్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదివి 550 పైబడి మార్కులు వచ్చిన సుమారు 19 మం ది విద్యార్థులను అభినందించి, ప్రశం సా పత్రాలు అందించి, ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్ర మంలో ఎంఈఓ కె.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ అమరేశ్వర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతి పునఃప్రారంభోత్సవం విజయవంతం: డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుక ఒక సరికొత్త అధ్యాయం అని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అమరావతిలో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ సభను ఉద్దేశించి ఆయన విలేకరులతో మాట్లాడారు. అమరావతి పునఃప్రారంభ ఘట్టానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ఆశాజ్యోతిని వెలిగించారన్నారు. ఆయన చేసిన ప్రసంగం ఆద్యంతం ప్రజల్ని హర్షాతిరేకంతో ముంచెత్తిందని, ఇది మన రాష్ట్రానికి చారిత్రాత్మక మలుపుగా నిలుస్తుందన్న నమ్మకం ప్రతి ఒక్కరిలో వెల్లివిరిసిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి తరలి వచ్చిన లక్షలాది మంది ప్రజలు మోదీ పట్ల గల అభిమానాన్ని ప్రతిబింబించిదన్నారు. ఈ సందర్భంగా ప్రధాని అమరావతి భవన నిర్మాణ పనులను మళ్లీ ప్రారంభించడమే కాకుండా, అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారని, ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థితికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచి విజయవంతం చేసిన ప్రజలందరికీ, ముఖ్యంగా బీజేపీ నేతలు, కార్యకర్తలకు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రహల్గాం దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో భారత సైన్యానికి మద్దతు తెలియజేస్తూ 22 ఏప్రిల్ 2025న జరిగిన ప్రహల్గాం దాడిని ఖండిస్తూ ఫోటోగ్రాఫర్స్ అసోసి యేషన్ కొవ్వొత్తుల ర్యాలీ ఈ కార్యక్ర మాన్ని విజయ కాంప్లెక్స్ నుండి అద్దంకి బస్టాం డ్‌లోని ఎన్టీఆర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహిం చడం జరిగింది. ఉగ్ర మూకల్ నశించాలి భారత్ జిందాబాద్ భారత సైన్యానికి మా మద్దతు అంటూ స్లొగన్స్‌తో ఒంగోలు ఫోటోగ్రా ఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు స్పందన వెంకట్రావు, సెక్రటరీ శేఖర్, ట్రెజరర్ రసూల్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పుటూరి చంద్ర, వెంకటేష్, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జెమిని శ్రీనివాస్, అడ్వైజర్స్ మట్ట సత్యం, హరిబాబు , మాజీ సెక్రటరీ సురేష్, హేమంత్, ఈసీ మెంబర్లు ఫోటోగ్రాఫర్స్ , వీడియో గ్రాఫర్స్, డిజైనర్స్, ఎడిటర్స్, ఫ్రేమ్స్ రెడ్డి, ఫోటో గూడ్స్ సాయి, ప్రైమ్ ల్యాబ్ షరీఫ్, జూమ్ అనిల్ ల్యాబ్ అనిల్ తదితర మిత్రులు పాల్గొని చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతిని ప్రకటిస్తూ, ఉగ్ర మూకల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. భారత ప్రభుత్వానికి భారత సైన్యానికి మద్దతు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా వారికి అసోసియేషన్ వారు ధన్యవాదాలు తెలియచేశారు.

## చింతపూడు పంచాయతీ టిడిపి కమిటీ ఏకగ్రీవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం సంస్థాగత ఎన్నికల్లో భాగంగా అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో మండలంలోని చింతపూడు గ్రామపం చాయతీ టిడిపి కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. చింతపూడు గ్రామకమిటీ అధ్యక్షుడుగా పసుపులేటి గురుకృష్ణ, ఉపాధ్య క్షుడుగా డి.హాజరత్, ప్రధానకార్యదర్శిగా ముప్పాళ్ల శ్రీని వాసరాజు, బూత్ కమిటీ కన్వీనరుగా ముప్పాళ్ల నరసింహరాజును ఏకగ్రీ వంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా వెంగ య్య, పలు వురు నాయ కులు మాట్లాడుతూ తెలు గుదేశం గ్రామకమిటీల ప్రతినిధులు గ్రామాల్లో నాయ కులను కార్యకర్తల ను సమన్వయం చేసు కుని పార్టీ,ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతి నిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బి.వెంగయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి. మాల కొండయ్య, నాయకులు గుంటిమడుగు శ్రీనివా సవర్మ, ఏ.రామకృష్ణం రాజు, బత్తుల వెంక టాద్రి, హస్తి వీరాంజనే యులు, కె.వెంకట కొండయ్య పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ముత్తుముల చొరవతో కార్మికులకు జీతాల బకాయిలు చెల్లింపులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌ని బేస్తవారిపేట పంచాయతీ కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛం అంద చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ కార్మికు లకు రావలసిన జీతాలు బకాయిలు ఉండగా ఆ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పంచాయతీ కార్మికులకు రావలసిన బకాయిలు మొత్తం చెల్లించాలని అధికారులను ఆదేశించగా, అధికారులు కార్మికులకు రావలసిన బకాయి జీతాలను మొత్తం వారికీ చెల్లించారు. కార్మికులకు ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుద్ధుల ప్రేమా నంద్, పంచాయతీ వాటర్ సెక్షన్ సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు రిమాండ్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎనిబేర నతానియేలు ఏ.తేజ తండ్రి యేసు రత్నం(21) అతను భారతదేశానికి వ్యతిరేకంగా పాకిస్థాన్ పొగుడుతూ సోషల్ మీడియా గ్రూపులో కామెంట్ చేయగా దానిపై కేసు నమోదు చేసి మార్కాపురం కోర్టులో హాజరు పరచగా జడ్జి అతనికి 14 రోజులు రిమాండ్ ఇవ్వటం జరిగింది. ఎవరైనా ప్రజలు దేశానికి వ్యతిరేకంగా, దేశ సమగ్రతను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు పెట్టిన, వ్యాఖ్యలు చేసిన వారిపై ఇదేవిధంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని త్రిపురాంతకం సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## మోడీ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: మల్లాది



చెరువుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలతో, అనగాని శివప్రసాద్ సహకారంతో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ ఆధ్వర్యంలో మండలం నుండి కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అమరావతిలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేసిన టిడిపి జనసేన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ 17వ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

## సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యంఎల్ నారాయణ




కనిగిరి, మేజర్‌న్యూస్: సిపిఐ జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. స్థానిక దరిశి చెంచయ్య భవనం నందు శనివారం సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసీన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ జూన్ 21, 22, 23 తేదీలలో దర్శిలో నిర్వహించబోయే 17వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పోలవరం పూర్తి చేస్తాం రాజధానిని పునర్నిర్మిస్తాం అంటూ కాలం వెళ్లపుచ్చుతున్నారని అన్నారు. ప్రకాశం జిల్లాకు త్రాగు, సాగునీరు అందాలంటే కృష్ణా జలాలు జిల్లాకు తీసుకురావాలని ఇది వెలిగొండ ప్రాజెక్టు తోనే సాధ్యమవుతుంది అన్నారు. అటువంటి ప్రాజెక్టును పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ ప్రకాశం జిల్లా వాసులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు.అలాగే దొనకొండ పరిశ్రమక క్యారీడర్, కనిగిరి నిమ్జ్, త్రిబుల్ ఐటీ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కొత్తగా రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని చెబుతున్న ప్రభుత్వాలు ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయడం లేదన్నారు. రేపు జరగబోయే 17వ జిల్లా మహాసభలో వీటన్నిటిపై సమగ్రమైన చర్చలు జరిపి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పరచడమే సిపిఐ లక్ష్యమని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు, పట్టణ కన్వీనర్ నజీముద్దీన్, మీరావలి, ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ ఇఫ్రాజ్, గణేష్ పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు త్వరలో ప్రోత్సాహక బహుమతులు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో10 తరగతి చదివి 500 మార్కులు ప్రైవేట్ స్కూల్లో చదివిన వారు 550మార్కులు. ఇంటర్మీడియట్ ప్రభుత్వం కాలేజీలో 850. ప్రైవేట్ కాలేజీలో 900. మార్కులు సాధించిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థులు. ఆయా మండల సంఘ అధ్యక్షులు ద్వారా వారి మార్కు లిస్టును. విద్యా అభివృద్ధి కమిటీ చైర్మన్ అద్దంకి అజయ్‌కుమార్ 9949944812 కు 7/5/2025 నాటికి పంపినట్లయితే వారిని అభినందించి.ప్రోత్సహక బహుమతులు అందించ బడును. అని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం తరపున అధ్యక్షులు చెన్ను పల్లి శ్రీనివాసాచారి పిలుపునిచ్చారు. కావున సంతనూతలపాడు నియోజవర్గ స్థాయిలో అర్హులైన విశ్వబ్రాహ్మణ విద్యార్థులు అందరూ. దరఖాస్తు చేసుకోవాలని చీమకుర్తి మండల అధ్యక్షులు/ ప్రధానకార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

## పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ మానవహారం కొవ్వొత్తులతో ర్యాలీ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ, చనిపోయిన యాత్రికులకు నివాళులర్పిస్తూ దేశ సరిహద్దులలో ఉగ్రవాదులతో పోరాడుతున్న మన ఆర్మీ నేవీ ఎయిర్‌ఫోర్స్ త్రివిధ దళాలకు సంఘీభావం తెలుపుతూ శని వారం సాయంత్రం మానవహారం చీమకుర్తి బస్టాండ్‌లో ఏర్పాటుచేశారు. అలాగే ర్యాలీగా చీమకుర్తి మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా కొవ్వొత్తులతో జాతీయ జెండాతో భారత్ మాతాకీ జై అనే నినాదాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్ర, మాజీ వార్డ్ కౌన్సిలర్ గొల్లపూడి కోటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ కందిమల్ల గంగాధర్, మెప్మా సిబ్బంది ఆలూరి చిరంజీవి, ఆర్పీలు, మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

### గద్దె ఏడుకొండలును సన్మానించిన టిడిపి నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్‌గా నియమితులైన డాక్టర్ గద్దె ఏడుకొండలును టిడిపి నేతలు ఘనంగా సన్మానించారు. వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన సందర్భంగా శనివారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో టిడిపి నేతలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కంబాలదిన్నె టిడిపి అధ్యక్షులు మన్నం రమణయ్య, మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, సనమూరి వెంకటేశ్వర్లు, ఏలూరి నరసింహారావు, చుంచు నరసింహారావు, కొండ వెంకటేశ్వర్లు, చుంచు చిన్నకొండయ్య పాల్గొని సన్మానించారు.

## ఉపాధి హామీ పనులను ఏపిడి పరిశీలన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని విజయనగర్ కాలనీలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కోటనాయక పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి పనులు వివరాలు గురించి తెలుసుకున్నారు. ఎండ తీవ్రతపై అవగాహన కల్పించి పని సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం తేళ్ళ రాంబాబు పలు సమస్యలను ఏపీడి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ యోహాను, సిబ్బంది ఉన్నారు.



## 5న పాఠశాలల పరిరక్షణకు ఎపిటీఎఫ్ నిరసన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:ప్రాథమిక పాఠశాలల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉండేలా మోడల్ ప్రాథమిక పాఠశాలలు కాని బేసిక్ ప్రైమరీ పాఠశాలలు ఉండాలని ప్రాథమికోన్నత పాఠశాలాల్లో స్కూలు అసిస్టెంట్లును కొనసాగించాలని 1 నుండి 5వ తరగతులు హైస్కూలుకు అనుసంధానం చేసే విధానాన్ని విరమించుకోవాలని తదితర డిమాండ్ల సాధనకోసం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈనెల 5వతేది సోమవారం ఉదయం కనిగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని ఎపిటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి జె.యస్.ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగిన అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలని పెండింగులో ఉన్న మూడు డీఏలు విడుదల చేయాలని 12వ పి.ఆర్.సి ప్రకటన విడుదల చేయాలని 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని సిపియస్ విధానం రద్దుచేయాలని 11వ పీఆర్‌సి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని అధికారులు విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేయకుండా సక్రమంగా వ్యవహరించాలని తదితర డిమాండ్ల సాధనకోసం ఎపిటీఎఫ్ అధ్వర్యంలో నిరసన చేపడుతున్నట్లు మండలంలోని ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఎపిటీఎఫ్ నాయకులు కోరారు.

## విద్యుత్ షాక్‌తో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మృతి

### పనులు చేస్తూ విద్యుత్ స్తంభంపై ప్రాణాలు విడిచిన వైనం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ కరెంటు పని చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై ప్రవేటు ఎలక్ట్రిషన్ మృతి చెందిన సంఘటన చీరాల మండలం పేరాలలో శనివారం సాయంత్రం జరిగింది. అందిన వివరాల మేరకు చీరాల మండలం విజయనగర కాలనీ గ్రామానికి చెందిన జడ సునీల్ (30) అనే వ్యక్తి ప్రయివేట్‌గా కరెంటు పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే శనివారం యధావిధిగా పనికి వెళ్లిన సునీల్ కరెంటు స్తంభం ఎక్కి పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో అక్కడే కుప్ప కూలి కరెంట్ తీగలపై వేలాడాడు. వెంటనే అప్రమత్తమైన తోటి సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేసి సునీల్‌ను క్రిందకి దింపాడు. అప్పటికే సునీల్ ప్రాణాలు విడిచాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతివార్త తెలుసుకున్న బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# ఉపాధి హామీ శ్రామికుడి మృతి



## పనుల వద్ద కనీస వసతులు కరువు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో ఉపాధి హామీ వేతన దారుడు శనివారం మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే చెన్నుపల్లి గ్రామానికి చెందిన షేక్ జాన్(45) ప్రతిరోజు వెళుతున్నట్టుగానే ఈరోజు కూడా చెన్నుపల్లి గ్రామ శివారులో ఉపాధి పనికి వెళ్లారు. పని చేస్తున్న సమయంలో ఎండ తీవ్రతతో షేక్ జాన్ అక్కడికక్కడే కుప్పు కూలి పోయారు. వెంటనే అక్కడున్న శ్రామికులు హుటాహుటిన ట్కద్యశాలకు తరలించారు. అప్పటికే జాన్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇంటి పెద్ద మృతి చెందడంతో జాన్ భార్య, ఇద్దరు కుమార్తెలు కన్నీరు మున్నీరుగా విలపించారు.

**కనీస వసతులు కరువు**

గ్రామాల్లో వలసల నివారణతోపాటు ప్రతి శ్రామికులకు పని కల్పించాలన్న ఉద్దేశంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏటా ఒక్కో గ్రామంలో రూ.లక్షల్లో చెల్లింపులు జరుగుతున్నా శ్రామికుల భద్రతపై అధికారులు చేతులెత్తేయడంతో అవస్థలు పడాల్సి వస్తుంది. ఎండలకు సేద తీరేందుకు పనుల వద్ద నీడ వసతి కల్పించాల్సి ఉండగా ఎక్కడా కనపడడం లేదు. పనులకు వెళ్లే కూలీలకు సామగ్రి అందించడం ఏళ్లుగా ప్రభుత్వం మరిచి పోయింది. తాగునీటి, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచడమే లేవు.శ్రామికులకు పని భద్రత లేక ఈ సంవత్సరం ఇప్పటికే మండలంలో ముగ్గురు బలైపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి హామీ శ్రామికులకు పని భద్రత కల్పించాలని కోరారు.

## ఫ్రెండ్స్, ఎస్బిసి ఉచిత వైద్యశిబిరం విజయవంతం



కొమరోలు, మేజర్‌న్యూస్: కాకినాడ ఎస్‌బిసి సహకారంతో ఫ్రెండ్స్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చింతల పల్లె పంచాయతీ కసినేపల్లిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం శనివారం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్బిసి డైరెక్టర్ ప్రవీణ్ చక్రవర్తి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ వంశీకళ్యాణ్, ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బిజ్జం చిన్న నరసయ్యలు మాట్లాడారు. డాక్టర్లు కమలేశ్వర్, జోష్ణ,సలోమిలు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా రోగులు పరీక్షలు చేయించుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎస్‌బిసి, ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, 104 సిబ్బంది, ఏఎన్ఎంలు, ప్రజలు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో పత్రికలదే ప్రధాన భూమిక



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సమాజాభివృద్ధిలో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి ప్రజలకు అధికారులకు మధ్య పత్రికలు సారధిగా పనిచేస్తున్నాయని ఎంఈఓ వి కోటేశ్వరరావు తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాల తప్పులను ఎండగట్టడంలో పాత్రికేయులు ముందు ఉంటారని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచర్ల సుబ్బారావు అన్నారు ప్రజాస్వామ్యంలో పత్రికలకు స్వేచ్ఛ లేకుంటే అది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు ఆయన అన్నారు ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు రామ్మోహన్రావును కంచర్ల సుబ్బారావును అధికారులు ఘనంగా సన్మానించారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్లుకు దరఖాస్తులు ఆహ్వానం

### మండల విద్యాధికారిణి టి.పద్మావతి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో ప్రవేట్ స్కూల్ నందు ఉచిత ప్రవేశాలు నేటి నుండి దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాధికారిణి టి. పద్మావతి తెలియజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యాసంవత్సరానికి ఒకటవ తరగతిలో విద్యార్థులు చేరడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. మండలంలో ఆరు ప్రైవేటు స్కూల్స్‌ను గుర్తించామని వాటిలో 25శాతం ఉచిత అడ్మిషన్లు పొందవచ్చని తెలియజేశారు. విద్యాహక్కుచట్టం ప్రకారం మూడు కిలోమీటర్లలో పరిధిలో ఉన్న విద్యార్థులు అర్హులని ఆమె తెలియజేశారు. వీరు 2.6.2019 నుండి 31.5.2020 మధ్యలో జన్మించి ఉన్నవారు అర్హులవుతారని తెలియజేశారు. ప్రధానంగా అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులు పిల్లలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ మైనారిటీ తదితర వంటి కులాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. దరఖాస్తుకు తల్లిదండ్రులు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్ తదితర గుర్తింపు కార్డులు సరిపోతాయని తెలిపారు. సచివాలయం, ఇంటర్నెట్ మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## కరపత్రం ఆవిష్కరణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా చీమకుర్తిలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థాన కమిటీ" ఆధ్వర్యంలో 16-05-2025 తేదీ నుండి "శ్రీ రామ జయరామ జయ జయ రామ" మూల మంత్ర సప్తాహ కార్యక్రమం 22-05-2025 తేదీ వరకు నిర్వహించబడును. తేది 21-05-2025 బుధవారం శ్రీ అభయాంజనేయ స్వామి వారికి అష్టోత్తర శత కలశాభిషేకం కార్యక్రమం 108 మహిళామ తల్లులచే శ్రీ హరి హర క్షేత్రం లోని వెంకటేశ్వర స్వామివారి సన్నిధి నుండి దేవస్థానము వద్దకు చేరును.తేది 22-05-2025 గురువారం హనుమజ్జయంతి మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.23-05-2025 తేదీ శ్రీ హనుమాన్‌చాలీసా 108 సార్లు పారాయణ చేయబడును. కావున భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని, స్వామివారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు ఇలపావులూరి శేష శ్రీధరశర్మ అష్టావధాని, అధ్యక్షులు పుత్తూరి ఆంజనేయులు,ఉపాధ్యక్షులు నారాయణ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి పులిపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలి

**ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ అధికారులకు హెచ్చరిక**



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఉపాధిహామీ పనుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోనని జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఎంపిడివోలు, ఏపివోలు వీటికి సంయుక్తంగా జవాబుదారీగా ఉండాలని, లక్ష్యం మేరకు పనులు జరగకపోతే ఇద్దరిపైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. శనివారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ పథకం కింద జిల్లాలో నిర్వహిస్తున్న పనులు, వాటి పురోగతిని డ్వామా పిడి జి.జోసఫ్ కుమార్ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. ఫారం పాండ్స్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు మే నెలను 'ఫారం పాండ్స్ మాసము'గా ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. దీనిపై కలెక్టరు మాట్లాడుతూ ఈ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పశ్చిమ ప్రాంతంలో, ముఖ్యంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. వాస్తవ గడువు గత నెలలోనే ముగిసినప్పటికీ ఇంకా వీటిని పూర్తి చేయకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏపివోలు, ఎంపిడివోలు, ఏపివోలు పాల్గొన్నారు.

**ప్రతీవారం స్పష్టమైన పురోగతి ఉండాలి**

ఇళ్ళ నిర్మాణాల పురోగతిలో ప్రతివారం స్పష్టమైన పురోగతి ఉండాలని కలెక్టరు స్పష్టం చేశారు. శనివారం గృహ నిర్మాణాలపై ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని నియోజకవర్గాలలో కేటగిరీల వారీగా పురోగతిపై ఆమె అరాతీసారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, పివిటిజీ చెంచులకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం చేస్తున్నందున ఆ డబ్బులను ఇళ్ళ నిర్మాణాలకే లబ్దిదారులు ఖర్చు పెట్టేలా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఈఈలు, డిఈఈలు, ఏఈఈలు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# శ్రీహర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ డ్రోన్ బహుకరణ





**జిల్లాఎస్పీ దామోదర్‌కి డ్రోన్ కెమెరా అందజేత**

**రవికుమార్ సామాజిక బాధ్యతకు సన్మానం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డ్రోన్ టెక్నాలజీతోనే నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. శ్రీహర్షిణి విద్యా సంస్థల కాలేజీ చైర్మన్ గోరంట్ల రవి కుమార్ అనే వ్యక్తి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి అత్యాధునిక సాంకేతికతతో కూడిన డ్రోన్ కెమెరాను అందచేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహుకరించడంపై ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్‌ను మద్దిపాడు పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ అందచేశారు. ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణలో, శాంతిభద్రతల పరిరక్షణలో అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సిబ్బందికి ఎంతోగా ఉపయోగపడుతుందన్నారు. ఈ డ్రోన్ కెమెరా అధిక రిజల్యూషన్ కలిగిన చిత్రాలు, వీడియోలను తీయగలదని, దీని ద్వారా విస్తృతమైన ప్రాంతాలను నిఘా ఉంచడానికి, నేరస్థలాలను పరిశీలించడానికి ట్రాఫిక్‌ను పర్యవేక్షించడానికి వీలవుతుందన్నారు. ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాలు ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు వీటిని వినియోగిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించటానికి దోహదపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్‌బాబు, మద్దిపాడు ఎస్సై శివ రామయ్య, సిబ్బంది ఉన్నారు.

# పాప సురక్షితం

### తప్పిపోయిన పాప ఆచూకీ కోసం పోలీసుల వేట

### సాంకేతికతతో స్వల్ప వ్యవధిలో పాప ఆచూకీని గుర్తించిన పోలీసులు

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సమక్షంలో తల్లిదండ్రులకు పాపను అప్పగింత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తప్పిపోయిన పాపను స్వల్ప వ్యవధిలో ఆచూకి కొనుగొని పోలీసులు ఆ పాపను తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. పాప ఆచూకి కోసం శ్రమించి ప్రతిభ కనబర్చిన పోలీసులను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సమక్షంలో తప్పిపోయిన పాపను పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. వివరాల్లోకి వెళితే...గత నెల 30.04.2025న సుమారు ఉదయం 9.30 గంటలకి సింగరాయకొండ, బాలిరెడ్డి నగర్‌కు చెందిన ఫిర్యాది చిలకూరి హరికృష్ణ కుమార్తె ఐశ్వర్య, వయస్సు 3 సంవత్సరాల పాప సింగరాయకొండ రైల్వే స్టేషన్‌లో తప్పిపోయింది. 1వ తేదీన పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు






ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ఎస్సై బి.మహేంద్ర వారి సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ సీసీ కెమెరాలు ద్వారా పాపను ఏమార్గం వైపు తీసుకుని వెళ్లారో వివిధ ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, పాప ఫోటోను అన్ని వాట్సఅప్ గ్రూపుల్లోనూ, అన్ని విలేజ్ వాట్సప్ గ్రూపుల్లోనూ, షేర్ చేయడంతో పాంప్లెట్లును పంచటం, అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలంలో పాపను గుర్తించి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. పిల్లల భద్రత పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. మా పాపను క్షేమంగా తిరిగి అప్పగించిన పోలీసులకు మేము జీవితాంతం రుణపడి ఉంటామని, క్షణం క్షణం యుగంగా గడిచిందని, మా పాప క్షేమంగా ఉందో లేదో అని ప్రతి క్షణం భయంతో వణికిపోయామని, పోలీసులు చూపిన చొరవ, చేసిన ప్రయత్నాలు వెలకట్టలేనివని, వారికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. పాపను తిరిగి తల్లిదండ్రుల చెంతకు చేర్చినందుకు ఎస్పీ సింగరాయకొండ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పాపను గుర్తించుటలో అత్యంత ప్రతిభ కనపరిచిన సింగరాయకొండ సిఐ సిహెచ్ హాజరత్తయ్య, సింగరాయకొండ ఎస్సై బి. మహేంద్ర, సిబ్బంది రమేష్, తిరుపతి స్వామి, చిన్న, సుమన్, ఖాజా, చంద్ర శేఖర్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా గ్రంథాలయంలో 5వ రోజు వేసవి శిక్షణ తరగతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా 5వ రోజు కార్యక్రమాలకు 65 మంది విద్యార్థులు హాజరగుట జరిగింది. వేసవి శిక్షణా శిబిరం 5వ రోజు కార్యక్రమంలో స్టోరీ టెల్లింగ్, ధ్యానం, పిల్లలచే కథలు చదివించడం, కథలు చెప్పించడం, ధ్యానం చేయించటం, స్పోకెన్ ఇంగ్లీషు, గ్రామర్, యోగా క్లాస్, క్రాఫ్ట్, లూసిడా హ్యాండ్ రైటింగ్, స్పేర్ టైం యాక్టివిటీస్, పొడుపు కథలు, సామెతలు, చిత్రలేఖనం తదితర వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలని, ఈ సభ్యత్వం పిల్లలకు రూ.50లు, పెద్దలకు రూ.100లు మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, కాశీ విశ్వనాథ్, వెంకయ్య, టి.శ్రీనివాసరావు, ఆర్.బిందుమణి, డి.ప్రసాద్, టి.రవీంద్ర, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

